# బలహీనత ★

రచన :
" జింబో "

ఉమ, జనార్ధన్ల పెళ్ళయి దాదాపుగా రెండు సంవత్సరాలవుతుంది. ఉమ అందంగా వుంటుంది. అందుకని వరకట్నం తక్కువిచ్చినా పెళ్ళి చేసికొన్నాడు జనార్ధన్. ఉమలాగ అందంగా లేక పోయినా వికారంగా మాత్రం లేడు.

సిగరెట్లు త్రాగే వాళ్ళంటే ఉమకు ఎలర్జీ. తనకు చిన్ననాటినుండే ఇలా ఏర్పడింది. అందుకే ఆమె నాన్న సిగరెట్ త్రాగిన తరువాత తనను వాత్సల్యంతో దగ్గరికి తీసికొని ముద్దాడేటప్పుడు వారించేది. సిగరెట్ల వాసన ఉమ భరించదు.

జనార్ధన్కు సిగరెట్లు త్రాగడం బాగా అలవాటు. అతనికీ అలవాటుందని పెళ్ళికి మొదలే ఉమకు తెలియదు (తెలిస్తే పెళ్ళి చేసుకునేది, చేసుకోక పోయేది అది వేరే సంగతి. ఇక్కడ అప్రస్తుతం)

పెళ్ళైన మొదట్లో చాల తక్కువగా త్రాగేవాడు జనార్ధన్. అసలే త్రాగేవాడు కాదన్నా మనం ఒప్పుకోవచ్చు.

దాదాపుగా ప్రతిరోజు ఉమ జనార్ధన్ల మధ్య సిగరెట్లు గురించిన ప్రస్తావన వస్తుండేది.

ఆ రోజు సాయంత్రం సోఫాలో తీరికగా కూర్చున్నాడు. టీ కోసం వేచి చూస్తూ.

టీ తీసికొచ్చిఇచ్చింది ఉమ. అతని ప్రక్కనే కూర్చుంది ఆమె కూడ త్రాగుతూ–

టీ త్రాగారు.

తరువాత సిగరెట్టు ముట్టించాడు జనార్ధన్.

"మీా కెన్నిసార్లు చెప్పానండి. ఈ త్రాగడం మానమని పోనీ, మానకపోయినా తగ్గించండి" బాధగా, విసుగ్గా అంది.

జనార్ధన్ నవ్వాడు జవాబుగా.

అతన్ని సిగరెట్లు మాన్పించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసింది ఉమ. కాని ఫలితం శూన్యం.

సిగరెట్ త్రాగడం అయిపోయింది. అక్కడున్న వీక్లీ తిరగేస్తూ కొద్ది సేపట్లో మరో సిగరెట్ ముట్టించాడు.

"సిగరెట్లు త్రాగడం వల్ల ఆరోగ్యానికి హానికరం మరియు డబ్బు దండుగ" అంది ఉమ.

సోఫానుండి లేచి ఎదురుగా వున్న సోఫాలో కూర్చుంది–వాసన భరించలేక.

"సిగరెట్లు త్రాగడం ఆరోగ్యానికి హానికరం అంటావా ? అప్పట్లో ఏదో పత్రికలో చదువలేదు–సిగరెట్లు త్రాగడం వల్ల మూడు లాభాలున్నాయి. ఒకటి ముసలితనం రాదట–మిగతావి జ్ఞాపకం లేవనుకో – ఇక డబ్బు దండుగంటావా ? రోజు నువ్వు కొంటున్న పూల ఖర్చుకన్న రెట్టింపు అంతేగా!" అన్నాడు పొగ గుప్పున వదుల్తూ–చిన్నగా నవ్వసాగాడు.

"నేనేదన్నా మీాకు నవ్వులాటగా నే వుంటుంది" బాధగా అంది ఉమ.

సిగరెట్లు మాన్పించడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తూనే వుంది. కొన్ని రాత్రులు పడక దగ్గరకు రానివ్వలేదు. అలా చేసినప్పుడు నోరు కడుక్కొని వచ్చేవాడు కాని సిగరెట్లు మానలేక పోయాడు.

♦ ♦ ♦

జనార్ధన్ ...జనార్ధన్ ...

పిలుపు విని తలుపు తీసింది ఉమ. ఎదురుగా జనార్ధన్ క్లాస్ ఫ్రెండ్ రామకృష్ణ. రామకృష్ణ,

జనార్ధన్‌లు చిన్ననాటి స్నేహితులు.

ఉష నమస్కరించి లోనికి రమ్మంది. తనకు పరిచయస్తుడే.

లోనికి వస్తూ రామకృష్ణ -- "జనార్ధన్ లేడా?" అన్నాడు.

"లేడన్నయ్యా టీ త్రాగి ఇప్పుడే బయటకు వెళ్ళారు".

ఉష రామకృష్ణ కెదురుగావున్న సోఫాలో కూర్చుంది.

"మొన్న ఏదో కొత్తసినిమా వొచ్చిందిగా- వెల్దామని లలిత ఒక టే పోరు మనం కల్సి వెల్దామని చెప్పడానికి వచ్చాను. వీడెక్కడికెళ్ళాడో ప్రొద్దున లేవగానే" అన్నాడు రామకృష్ణ.

"బహుశః సిగరెట్లు కోసం అయివుంటుంది" అంది ఉష.

జనార్ధన్‌ను సిగరెట్లు మాన్పించమని రామకృష్ణతో చెప్పాలని ఎప్పటినుంచో అనుకుంది. ఇంత వరకు చెప్పడానికి సమయం రాలేదు. కాదు, జ్ఞాప్తికి రాలేదు.

"నేను మళ్ళీ వస్తానమ్మా!" అంటూ లేవ బోయాడు.

"కూర్చోండన్నయ్యా టీ తీసికొస్తాను" అంటూ లేచి ఇంట్లోకి నడిచింది.

ప్లాస్కులో ఉన్న 'టీ' కప్పులో పోసుకొని

No. 4964

పవర్‌వారి మూడు రత్నములు

* పవర్‌స్కూల్ * పవర్‌స్బ్యూటి

మా ప్రత్యేక తయారింపులు: * మాచ్ లెస్ * పైలెట్ * పవర్ ఇంటర్ లాక్ * బాలాజీ ఫేన్సీ జెట్టీలు మరియు కలర్ శర్టులు.




ఇవిగో:...

మీకు హాయినిచ్చే

బ్రైట్ లుక్ బ్రేసరీస్



బనియన్లతయారీలలో...ఇదొక అపూర్వ కానుక...

-కెమి బనియన్లు-

—: వివరములకు :— Phone: 20810

POWER HOSIERIES, Tirupur-638 604.

వచ్చి రామకృష్ణకు అందించింది.

రామకృష్ణ త్రాగాడు.

ఈ మధ్య ఆయన తెగ సిగరెట్లు త్రాగుతున్నా రన్నయ్యా! మాన్పించాలని ఎన్నో మార్లు ప్రయత్నించినా లాభంలేకుండా పోతుంది. చెప్పిచెప్పి నాకే విసుగొస్తుంది. మీరెలాగైనా సిగరెట్లు త్రాగకుండా చెయ్యాలి చివరికి లిమిట్‌గానైనా...చాల బాధ పడుతూ ఉమ అంది.

రామకృష్ణ ఆలోచించాడు కొద్దిసేపు.

"వీడిచే సిగరెట్లు పూర్తిగా మాన్పించేలా చేస్తాను. నువ్వేమి బాధ పడకమ్మా" దృఢంగా అన్నాడు రామకృష్ణ.

♦ ♦ ♦

సుచిత్ర, జనార్ధన్‌లు చిన్ననాటి స్నేహితులు.

సుచిత్ర అందంగా వుంటుంది. మొదట్లో సుచిత్రను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు, కాని పరిస్థితులు అనుకూలించ లేదు.

అయినా, వారి స్నేహం మాత్రం చెక్కు చెదర లేదు.

సుచిత్ర కోసం ఏం చెయ్యడానికైనా సిద్ధం జనార్ధన్.

సుచిత్ర బ్యాంకులో పనిచేస్తుంది. ఆమెకింకా పెళ్ళికా లేదు.

ఎప్పుడన్నా జనార్ధన్ వాళ్ళింటికొస్తుంది సుచిత్ర. వాళ్ళు తరుచుగా హోటల్లలో కల్సుకుంటూ వుంటారు.

ఒక సారి హోటల్లో కూర్చున్నారు సుచిత్ర జనార్ధన్‌లు. టీలు త్రాగారు. జనార్ధన్ అలవాటుగా సిగరెట్ ముట్టించాడు.

తన వ్యానిటీ బ్యాగు నుండి కర్చీఫ్ తీసి ముక్కు మూసుకుంది సుచిత్ర. సుచిత్ర భావం జనార్ధన్ కర్థమైంది. ఆడవాళ్ళు తమ భావాన్ని ఎంత సున్నితంగా వ్యక్తం చేస్తారో అతనికి తెలుసు.

కొద్ది సేపటికి సిగరెట్ తీసి ఆష్‌ట్రేలో పడేశాడు.

మరొకసారి - ఇద్దరూ పార్కులో కూర్చున్నారు.

జనార్ధన్ కంటిన్యూగా రెండు, మూడు సిగరెట్లు త్రాగాడు.

'జనార్ధన్ ఈ మధ్య నువ్వు తెగ సిగరెట్లు త్రాగుతున్నావు. నీకు అగ్గిపుల్ల అవసరం లేకుండా అయిపోయింది కదూ!" అంది.

"అవును సుచిత్ర బాగా అలవాటైంది. ఏం చెయ్యను దీనికి బానిసయ్యాను" అన్నాడు.

"ఏ అలవాటైన మన చెప్పు చేతుల్లో వుండాలి. కాని, మనం దాని చెప్పు చేతల్లో వుండకూడదు. నీకు తెలియదని కాదు అయినా చెప్పుతున్నాను" అంది సుచిత్ర.

జనార్ధన్ మాట్లాడకుండా నిశ్శబ్దంగా కూర్చున్నాడు.

"కోపం వచ్చిందా? నువ్వు అంత దూరం నుంచి మాట్లాడితేనే వాసన వస్తుంది. అందుకే చెప్పాను. పాపం ఉమ ఎలా భరిస్తుందో".

జనార్ధన్ నవ్వాడు.

"ఉమ నన్ను రోజు బాధిస్తుంది మానెయ్యమని, కాని నేను మానెయ్యలేక పోతున్నాను. ఏం చెయ్యాలి?"

"కాని, సిగరెట్లు త్రాగుతే ఉమను బాధిస్తుంది. నువ్వు అయినా కొద్ది కొద్దిగా అలవాటు తగ్గించుకుంటూ పోయావంటే ఈజీగా మానెయ్యవచ్చు. ఆమధ్య ఏదో సైన్సు జర్నల్‌లో చూడలేదూ - నెలరోజుల్లో సిగరెట్లు

మానడానికి చిట్కాలిచ్చారు".

"ఇకనుండి ట్రైచేస్తాను".

"ట్రైకాదు జనార్దన్, మానెయ్యాలి - తప్పదు ఆరోగ్యం పాడవుతుంది" అంది హెచ్చరిస్తూ.

"అలాగేలే!".

"అలాగేలే అంటేకాదు - ముందు సిగరెట్లు త్రాగనని 'ప్రామిస్' చెయ్యాలి" అంది.

చేతిలో చేయివేస్తు త్రాగనని ప్రామిస్ చేశాడు.

"తిరిగి తాగావని తెలిస్తే, నీతో మాట్లాడ్డంమానేస్తాను, గుర్తుంచుకో".

ఆడవాళ్ళు ఎంతకైనా తెగిస్తారని తెలుకొని నీస్నేహాన్ని మాత్రం విడువలేను సుచిత్ర నీ ముందు సిగరెట్ ఓ లెక్కా-నా! అన్నాడు జనార్ధన్.

సుచిత్ర నవ్వుకొంది.

చుట్టూ చీకట్లు వ్యాపిస్తునాయన్న సంగతి గమనించనే లేకపోయారు ఇద్దరూ లేచి ఎవరిళ్ళకు వాళ్ళు బయద్దేరారు.

* * *

నెల రోజులు గడిచాయి.

జనార్ధన్ పూర్తిగా సిగరెట్లు మానేశాడు. ఉష సంతోషానికి అవధుల్లేవు ప్రతి రాత్రి ఎలాంటి బాధ లేకుండానే ఆహ్వానిస్తుంది అతన్ని.

ఎవరెస్టును అధిరోహించి నంత విజయాన్ని సాధించినంత ఆనందంగా వుంది. ఎందుకుండదూ? భర్తసన్మార్గంలో నడుస్తున్నాడని తనకు ఆరోగ్యం, ఆనందం ఉన్నప్పుడే కదా భార్య నిర్భయంగా, సంతోషంగా ఉండేది.

మనస్సులోనే కాదు నిజంగా జోహార్లర్పించింది రామకృష్ణకు.

ఇందుకు తెర వెనుక నున్న వ్యక్తి మరొకరిని రామకృష్ణ నవ్వుకునాడు.

"నాక్కాదు నువ్వు కృతజ్ఞతలు చెప్పాల్సింది-సుచిత్రకు." తనకు తెలుసు జనార్ధన్ బలహీనత ఎవరితో చెప్పిస్తే వింటాడో నన్న సంగతి.

★

ఆనందలక్ష్మి

ఆర్ట్ మూవీస్ వారి

"లక్ష్మీపూజ" లో

పండరీభాయి, చంద్రకళ,

బేబిరోహిణి.

★

